


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల


గురువారం | 19 ఫిబ్రవరి 2026

పేజీలు 8




తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే స్థలం

- ప్రభుత్వాలు మారుతున్నా తీరని కర్నూలు జిల్లా పశ్చిమప్రాంత రైతుల ఆశలు
- కరవు-కాటకాలతోనే హరించుకుపోతున్న కాలం
- మూడు రాష్ట్రాలతో చర్చించాల్సిన ఏపీ ప్రభుత్వం కాడెదించేసింది
- గుండ్రేవుల అవసరమన్న జగన్ అధికారంలోకి వచ్చాక మరిచిపోయారు
- అనుమతులిచ్చిన చంద్రబాబూ పట్టించుకోరు




గుండ్రేవుల ప్రాజెక్టు మ్యాప్ నివేదిక

## ఇక 'కల'గానే

# గుండ్రేవుల రిజర్వాయర్

కర్నూలు-కడప కాలువకు గుండెకాయలా భావించే గుండ్రేవుల రిజర్వాయర్‌ను కూటమి ప్రభుత్వం కూడా అటకెక్కించినట్లే కనిపిస్తోంది. కెసి కెనాల్‌తో పాటు కరవుకు చిరునామా ఉన్న కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి కూడా గుండ్రేవుల రిజర్వాయర్ ఊపిరి పోస్తుంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో గుండ్రేవులపై ఒక స్పష్టమైన ప్రకటన వస్తుందని ఇక్కడి నేతలతో పాటు రైతాంగం కూడా ఆశలు పెట్టుకుంది. ఈ రిజర్వాయర్ నిర్మాణం మూడు రాష్ట్రాలతో ముడిపడి ఉన్న కారణంగా ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాల్సి ఉందన్న మాట తప్ప ముఖ్యమంత్రి నోటి నుండి స్పష్టమైన ప్రకటన రాలేదు. అయినా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గుండ్రేవుల రిజర్వాయర్ చర్చకు వచ్చే అవకాశం ఉందంటూ పశ్చిమ ప్రాంత రైతుల్లో ఆశలు చిగురించేలా కొన్ని కథనాలు వచ్చాయి. గుండ్రేవుల వివరాలతో రావాలంటూ ముఖ్యమంత్రి జలవనరుల శాఖను ఆదేశించారన్న సమాచారం ఉత్తుత్తిదేనని తేలిపోయింది. గుండ్రేవుల రిజర్వాయర్ కలగానే మిగిలిపోనుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :**

కర్నూలు-కడప కాలువకు తుంగభద్ర నదీ జలాల్లో 39.90 టిఎంసిల నికరజలాలు కేటాయించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో వ్యవసాయం కోసం, అలాగే తాగునీటి కోసం వినియోగించుకునేలా ప్రతిపాదించారు. మూడు దశాబ్దాల క్రితం కెసి కెనాల్ కింద రెండు పంటలు సాగు చేసుకునేలా సాగునీరు అందేది. దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జపాన్ నిధులతో కెసి కెనాల్‌ను ఆధునికీకరించారు. దీంతో ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. పుష్కలమైన వర్షాల కారణంగా కెసి కెనాల్‌కు కేటాయించిన నికర జలాలను నిల్వ చేసుకునే రిజర్వాయర్లేవీ లేకపోయినా రెండు పంటలకు సాగునీరు అందేది. వర్షాలు తగ్గిపోతుండడం, కర్నాటకలో నాన్ ఆయకట్టు పెరిగిపోతున్న కారణంగా కర్నూలు-కడప కాలువ కింద ఒక్క పంట సాగు కూడా కష్టమైంది. ఫలితంగా నికర జలాలను నిల్వ చేసుకునే రిజర్వాయర్ నిర్మాణం కావాలన్న కల రైతాంగంలో ప్రారంభమైంది. ఈ కారణంగా 20 టిఎంసిల సామర్థ్యంతో గుండ్రేవుల వద్ద రిజర్వాయర్ నిర్మించుకోవాలన్న ప్రతిపాదన వచ్చింది. దివంగత సుబ్బరాయుడు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి సవివరమైన ప్రాజెక్టును కూడా ప్రభుత్వానికి అందించారు. 39.90 టిఎంసిల నికరజలాల కేటాయింపు ఉన్నా సుంకేసుల వద్ద ఉన్న 1.2 టిఎంసిల సామర్థ్యంతో ఉన్న రిజర్వాయర్ తప్ప మరే రిజర్వాయర్ కెసికి అనుబంధంగాలేదన్నది తెలిసిందే. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నా ఏడె నిమిది సంవత్సరాలుగా మరమ్మత్తుల పేరుతో దాదాపు దాన్ని మూసివేశారు.

మిగతా 2లో



## పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**- వైభవంగా స్వామి వార్లకు తెప్పోత్సవం**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మహాపూర్ణాహుతితో ముగిసాయి. బుధవారం ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మలతో పాటు ప్రత్యేక వేద పండితుల వేద మంత్రాలతో యాగశాలలో మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డిచే నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసనలు పలికి కలశ జలాలను శ్రీకామేశ్వరీసమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకించారు. ఉత్సవ మూర్తులకు, త్రిశూలానికి రుద్రగుండం పుష్కరిణిలో త్రిశూలస్నాన పూజలను నిర్వహించారు. పుష్కరిణిలోని పంచలింగాల మండపంలో స్వామి వార్లకు వివిధ చూర్ణ అభిషేకాలు నిర్వహించి

మిగతా 2లో



రుద్రగుండం పుష్కరిణిలో త్రిశూలస్నానం నిర్వహిస్తున్న దృశ్యం




## శ్రీశైలం..పుష్పశోభితం

- ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఇల కైలాసమైన శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు అశ్వవాహన సేవ నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవం జరిపారు. డప్పు వాయిద్యాలు జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు రకాల సుగంధ పుష్పాలతో స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం చేశారు. ఉత్సవ మూర్తులకు అద్దాల మండపంలో (శయమందిరం)లో శయనోత్సవంనిర్వహించి..చివరిగా స్వామి అమ్మవార్లకు ఏకాంతసేవ జరిపారు. ఆయా పూజా కార్యక్రమాల్లో దేవ స్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాస రావు,ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**నిర్మాణ సామాగ్రి తరలింపు వాహనాల పై**

## చర్యలు ఏవి..?



టిప్పర్ నుండి కంకర రోడ్డుపై పడుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** టిప్పర్ల నుంచి కంకర రోడ్డు మీద పడడం వల్ల వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు ఇలాంటి వాటి వల్ల రోడ్లు

మిగతా 2లో

**శ్రీ మఠంలో వైభవంగా ప్రారంభమైన**

## గురువైభోత్సవాలు



జ్యోతి ప్రజల్వన చేస్తున్న మఠం పీఠాధిపతి

## నిర్మాణ సామాగ్రి తరలింపు వాహనాలపై చర్యలు ఏవి..?

(మొదటి పేజీ తరువాయి)

పాడవడమే కాకుండా ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం కంకర లేదా ఇసుక వంటి భవన నిర్మాణ సామాగ్రి, రోడ్లు నిర్మించే సామాగ్రి తరలించే వాహనాలు తప్పనిసరిగా తార్‌పాలిన్ లేదాకవర్‌తో పూర్తిగామూసి వేసిఉంచాలి.కానీ అలాచేయకుండా ప్రతిరోజు కర్నూలు, నంద్యాల, అనంతపురం, హైదరాబాద్ హైవే రోడ్లపైన పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు తార్ పాలిన్ కప్పకుండా నిర్మాణ సామాగ్రిని తీసుకెళ్లుతున్న సన్నివేశాలు ప్రతిరోజు కనబడుతూనే ఉన్నాయి.ఇలా తార్‌పాలిన్ కప్పకుండా ఇసుక, కంకర తదితర నిర్మాణ సామాగ్రిని తీసుకెళ్లడం వలన వాహనాలలోని కంకర రోడ్డు పై పడి రోడ్డు పాడవడమే కాకుండా వెనుక వైపు వస్తున్న వారి పై పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రవాణా చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన వెనుకనుంచి వచ్చే వాహనదారులు కంకర పై వాహనాలు పడపడంతో ఇసుక కళ్లలో పడడం, కంకర మొహానికి తగలడం, రోడ్డుపై కంకర చెల్లాచెదురుగా పడడం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. రోడ్డు భద్రత కమిటీ ఎన్నోసార్లు తనిఖీలు చేసినప్పటికీ, ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా రోడ్డు భద్రతా కమిటీ ప్రతిరోజు తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు ఇలాంటి వాహనాలను సీజ్ చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ మఠంలో వైభవంగా ప్రారంభమైన గురువైభోత్సవాలు

**– సద్గురు శ్రీ రాఘవేంద్రుడికి ప్రత్యేక పూజలు – అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** తుంగాతీరాన వెలసిన అధ్యాత్మిక క్షేత్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో గురు వైభోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.శ్రీమఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో జ్యోతిప్రజల్వన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. తెల్లవారుజాము నుంచి తుంగభద్ర జలంతో రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని నిర్మల విసర్జన సేవ గావించారు. శ్రీ రాఘవేంద్ర స్వామికి విశేష పూజలు చేసి ప్రత్యేక అభరనాలతో అలంకరించి మహామంగళహారతులు వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మఠంలోని యోగేంద్ర మంటపంలో శ్రీ మఠం పీఠాధిపతి జ్యోతి ప్రజల్వన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. బెంగుళూరుకు చెందిన నాట్య సురభి సెంటర్ ప్రారంభించిన భరత నాట్యం భక్తులను అలరించాయి. కర్ణాటక ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి మంత్రాలయానికి వచ్చారు. భక్తులంతా అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకొని శ్రీ మఠం పీఠాధిపతి ఆశీస్సులు పొందారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు శ్రీ మఠం అధికారులు చేశారు. మంత్రాలయం విద్యుత్ దీప కాంతులతో దే దివ్యమనంగా వెలిగిపోతుంది. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ఏఎఓ మాధవశెట్టి, మేనేజర్ శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, శ్రీ పతాచార్, ఐపి నరసింహాస్వామి, వ్యాపరాజాచార్, అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.


## స్మశానవాటిక పనులు ప్రారంభం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్, వైఎస్సార్ నగర్, టిడ్కో అపార్ట్‌మెంట్ వాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్ని మతాల వారికి అందుబాటులో ఉండేలా నిర్మించ తలపెట్టిన ఉమ్మడి స్మశానవాటిక పనులు బుధవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. గత ఏడాది ఫిబ్రవరిలో స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి. ఫిరోజ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ ఆదేశాలతో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వోలతో సమన్వయం చేసుకుని మ్యాపులు సిద్ధం చేయడమే కాకుండా, మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం, టెండర్ ప్రక్రియను ఫిరోజ్ స్వయంగా పర్యవేక్షించారు.బుధవారం ఉదయం హిటాచీ యంత్రాలతో పనులు ప్రారంభం కావడంతో 38వ వార్డు ఇన్చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి మరియు స్థానికులు మంత్రి ఫరూక్, ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంపిణీకి నోచుకోని సైకిళ్లు

**చాగలమర్రిమేజర్,న్యూస్:** 2018 – 2019 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 9వ తరగతి విద్యార్థులకు డ్రాపౌడ్స్ తగ్గించడం కోసం "బడికి వస్తా" అనే పథకం ద్వారా చాగలమర్రిలోని జెడ్పి ఓరియంటల్ బాలిక ఉన్నత పాఠశాలలకు 150 సైకిళ్లు మంజూరు చేసింది అయితే ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఓ హెచ్.ఎం ఈ సైకిళ్లు పంపిణీపై దృష్టి సారించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అరకొరగా పంపిణీ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. అయితే అప్పటి ఎం.ఈ.ఓ అనురాధ ఈ సైకిళ్ల పంపిణీ పర్యవేక్షించకపోవడం విషయం కనుమరుగైందనే వాదనలు ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతమంది ప్రధానోపాధ్యాయులు బదిలీపై వచ్చినప్పటికీ సైకిళ్ల వ్యవహారం ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడ ం లేదు. ఇప్పటికైనా సైకిళ్లు పంపిణీ చేసేవిధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.



# ఇక 'కల'గానే గుండ్రేవుల రిజర్వాయర్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర విభజన తర్వాత 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఎన్నికల సమయంలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి తనయుడు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీని వీడి తెదేపాలో చేరిన సమయంలో గుండ్రేవుల రిజర్వాయర్‌తోపాటు వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు కూడా తెదేపా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా మూడు ప్రాజెక్టులకు అనుమతి మంజూరు చేసిన సందర్భమంటూ చంద్రబాబునాయుడు శిలాఫలకం కూడా ఆవిష్కరించారు. 2019 ఫిబ్రవరి 21వ తేదీన గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణ పనులకు 2,890 కోట్ల రూపాయలు కే టాయిస్తూ జీఓ ఆర్టీ 154ను విడుదల చేసింది తెదేపా ప్రభుత్వం. 2019లో తెదేపా స్థానంలో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కూడా గుండ్రేవుల రిజర్వాయర్ అంశాన్ని కనీసం స్పృషించడానికి కూడా ఇష్టపడలేదు. కర్నూలులో జలదీక్ష చేసిన వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి గుండ్రేవుల విషయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక మరిచిపోయారు. 2024లో మళ్లీ కూటమి పేరుతో తెదేపా అధికారంలోకి రావడంతో కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత రైతుల్లో కొత్త ఆశలు మొలకెత్తాయి.

కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా గుండ్రేవుల రిజర్వాయర్ వ్యవహారం అటక దిగలేదు. 20 టిఎంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మిస్తే కర్నూలు జిల్లాతోపాటు తెలంగాణా రాష్ట్రంలో కూడా కొంత భాగం మునకకు గురవుతుందని అంచనా వేశారు. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణంతో ఆర్డీఎస్ కింద ఆయకట్టు స్థిరీకరించుకునే అవకాశం ఉండడంతో తెలంగాణా కూడా సానుకూలంగా ఉందన్న వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కర్నాటకకు కూడా కొంత సానుకూలంగా ఉండాలన్న లక్ష్యంతో 52.5 టిఎంసిల సామర్థ్యానికి దీన్ని పెంచితే బాగుంటుందన్న ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. దీని వల్ల కర్నాటకలోని కొంత భాగం మునకకు గురవుతుందని తేల్చారు. అయినా సరే గుండ్రేవుల రిజర్వాయర్ కారణంగా మూడు రాష్ట్రాలకు మంచి జరుగుతుందన్నది స్పష్టమైనా ఇది ముందుకు సాగకపోవడం వెనుక ప్రభుత్వాల నిర్లక్ష్యం సుస్పష్టం. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సి ఉన్న కారణంగా ఇక్కడి ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. కానీ, అధికారంలోకి వస్తున్న ఏ ప్రభుత్వం కూడా అలాంటి చొరవ తీసుకోవడం లేదు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప కళ్లెదుట కనిపిస్తున్న నీటిని వినియోగించుకునే ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 2019లో తెదేపా గుండ్రేవులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైకాపా రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం పేరుతో గుండ్రేవులను నీరు కార్చింది. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం వెనుకబడ్డ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి ఉపయోగపడేది కాదని తెలిసినా ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గోదావరి జలాలను తరలించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని కాలయాపన చేస్తోందే తప్ప దీని వల్ల కర్నూలు జిల్లా కరవు నుండి బయటపడదని తెలిసినా అక్షయ పాత్ర లాంటి గుండ్రేవుల రిజర్వాయర్ గురించా ఆలోచించడం లేదు. తెదేపా కూటమి ప్రభుత్వంలోనూ గుండ్రేవుల రిజర్వాయర్ 'కల'గానే మిగలబోతోందేమోనన్న అనుమానాలు స్పష్టమవుతున్నాయి.

## మహాపూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

రుద్రగుండం పుష్కరిణిలో త్రిశూలస్నానం నిర్వహించారు. అనంతరం సకల దేవతలకు వీడ్కోలు పలుకుతూ ధ్వజ అవరోహణం నిర్వహించారు. నాగావలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, తదితరులు పాల్గొన్నారు.మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మోత్సవం చివరి రోజున స్వామి వార్లకు తెప్పోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం



రుద్రగుండం పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

రాత్రి స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవంగా రుద్రగుండం పుష్రరిణికి చేర్చారు. పుష్కరిణిలో తెప్పను ప్రత్యేకంగా అలంకరించి స్వామి వార్లను కొలువుదీర్చారు. తెప్పోత్సవం దాతలు అయిన అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతులచే, కుటుంబ సభ్యులచే, ఈఓ శ్రీనివాస్ రెడ్డిచే వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల ఓంకార నామస్మరణలతో రుద్రగుండం పుష్కరిణిలో జలక్రీడోత్సవాన్ని నిర్వహించారు.

## ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణ సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ రవ్వలకొండ నందు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ విద్యార్థినీల హాస్టల్ నందు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. డిసెంబర్ 27న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మోడల్ స్కూల్, హాస్టల్‌లను అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాస్టల్ విద్యార్తులు తమకు త్రాగునీటి సమస్య ఉందని మంత్రి బి.సి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి బి.సి విద్యార్థినీల సౌకర్యార్థం రూ. 2లక్షల సొంత నిధులతో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. అందులో భాగంగా మినరల్ వాటర్‌ప్లాట్ ప్రారంభోత్సవానికి బి.సి ఇందిరమ్మ మోడల్ స్కూలుకు చేరుకోగానే ప్రిన్సిపల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినీలు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం బి.సి ఇందిరమ్మ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించండం జరిగింది. ఈ




మినరల్ వాటర్‌ప్లాట్‌ను ప్రారంభిస్తున్న బి.సి ఇందిరమ్మ

సందర్భంగా వారు మాట్లాడుతూ మినరల్ వాటర్‌ప్లాంట్ పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలోని ఎన్నోచోట్ల మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. అనంతరం మంత్రి స్పందనకు విద్యార్థినీలు హాస్టల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో పల్లె 2.0 క్రింద పాడి యజమాని అయిన మర్రిబోయని నరసింహులుకు రూ. 2లక్షల అంచనా మొత్తముతో మంజూరు అయి పూర్తి అయిన గోకులం షెడ్‌ను బుధవారం ప్రారంభించడం జరిగింది.మండలంలో ఈ సంవత్సరానికి గాను మొత్తం 5 మంజూరు చే యడం జరిగింది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. గ్రామ పెద్దలు ఎం.వి శివరామిరెడ్డి, ఎం. శివారెడ్డి, కల్లూరి నారాయణ, నాగ చౌడయ్య పాల్గొన్నారు.




## పారువేట ఉత్సవమూర్తులకు తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పణ


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి,పారువేట ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం తరుపున బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మహబూబ్నగర్ అసిస్టెంట్ కమిషనర్, గద్వాల్ జోగులాంబ దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేద పండితుల తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున దిగువ అహోబిలంలోని 46వ పీఠాధిపతి స్వామీ ఆశీర్వాదం తీసుకున్నారు. మేల తాళాలతో దిగువ అహోబిల నరసింహ స్వామినీ దర్శించుకొని పారువేట చివరి రోజు రుద్రవరం లోని శ్రీ పార్వేట నరసింహస్వామి పల్లకిని దర్శించుకుని శ్రీ జ్వాల నరసింహ స్వామికి మరియు శ్రీ ప్రహ్లాద వరద స్వామికి తెలంగాణ రాష్ట్రం తరఫున అహోబిలం దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామానుజన్, అహోబిలం ప్రధాన అర్చకులు శ్రీ కిదాంబి వేణుగోపాల స్వామికి అందజేశారు. అనంతరం పార్వేట ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఈ-నారీస్ ఎంపికైన మహిళలకు శిక్షణ



**పాములపాడు మేజర్ న్యూస్ :** స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ-నారీస్‌కు బుధవారం ఏపీఎం ఉమా మహేశ్వరమ్మ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పొదుపు గ్రూపులోని మహిళల జీవనోపాధి ఆదాయంపై డేటాను సేకరించడం ఈ-నారిల పని అని అన్నారు. డేటా సేకరణ యాప్‌లో గ్రూప్‌లోని మహిళల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆమె వారికి చెప్పారు. ప్రతి ఈ-నారి దగ్గర స్మార్ట్‌ఫోన్ ఉండాలని, దానిని తమ వద్ద ఉంచుకోవాలని ఆమె అన్నారు. మండలంలో మొత్తం 107 మంది ఈ-నారిలను ఎంపిక చేశామని, మండలంలోని అన్ని క్లస్టర్లలో సీసీల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ప్రస్తావించారు. వారికి కేటాయించిన 10 గ్రూపుల డేటాను రోజుకు 2 గ్రూపుల చొప్పున 5 రోజుల్లో నమోదు చేయాలని ఆమె వివరించారు. మొబైల్ యాప్‌లో ఎలా నమోదు చేసుకోవాలో ఆమె డెమో నిర్వహించి వారిలో అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో సీసీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో సిసిరోడ్డు ఏర్పాటు


సిసిరోడ్డుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో సిసిరోడ్డు ఏర్పాటుకు భూమిపూజ చేపట్టడం జరిగింది. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి తనయుడు ధరణీధర్‌రెడ్డి సహకారంతో సిసిరోడ్డు ఏర్పాటుచేయడం జరిగిందని వైకాపా జిల్లా కార్యదర్శి మురళీరెడ్డి అన్నారు. సిసిరోడ్డు భూమిపూజకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాదాపుగా 10లక్షల రూపాయలతో సిసిరోడ్డు డ్రైనేజిని 150మీటర్ల వరకు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అలాగే యస్‌సి కాలనీలో కొళాయిలను ఏర్పాటుచేసి త్రాగునీరు సరఫరా చేశారు. గ్రామంలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కాంట్రాక్టర్ బసిరెడ్డి, సర్పంచ్ ఆరోన్, జె.కె.ఈరన్న, హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో మురళీరెడ్డికి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

## 30రోజుల పాటు ముస్లిం సోదరులకు సెహరి ఏర్పాటు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పవిత్రంగా ఉండే ఉపవాస దీక్షలకు ముస్లిం సోదరులందరికీ ముస్లిం యువకుడు గట్టు ఆరీఫ్ ఆధ్వర్యంలో దాదాపు 30 రోజులపాటు సెహరి ఏర్పాటు చేయడం జరిగింది. కావున ముస్లిం సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## అహోబిలేశుని సన్నిధిలో టీవీఎస్ ఛైర్మెన్



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని టీవీఎస్ కంపెనీ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్ బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయన హెలికాప్టర్ దిగగానే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరుడు ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి స్వాగతం పలికారు. మఠంలో కొలువుదిరిన ప్రతాపరుద్ర మహారాజు మొదటి జీయర్ కు బహుకరించిన పసిడి మాలోల నరసింహస్వామిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం అహోబిలం 46 వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆయన ఆలయం వద్ద చేరుకో గానే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్, ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు మణియర్ సౌమ్యనారాయణ, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువు దూరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బాల్యవివాహ రహిత సమాజనిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత

**– జిల్లా బాలల సంరక్షణ కృపాక కౌన్సిలర్ సునీల్ కుమార్**


అవగాహన కల్పిస్తున్న కృపాక కౌన్సిలర్ సునీల్ కుమార్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించిన, చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా బాలల సంరక్షణ కృపాక కౌన్సిలర్ సునీల్ కుమార్, బాలల సంరక్షణ విభాగం హుడ్రిచ్ వర్కర్ సునంద కుమారిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో భక్త్‌భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండాలని ఆలోపు వివాహం చేస్తే అది బాల్యవివాహం అవుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా ఆడపిల్లలకు ఆరోగ్య సమస్యలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గ్రామాల్లో నిర్లక్షరాస్యులైన తల్లిదండ్రులు ఆడపిల్లలంటే భారంగా, భయంగా భావించి 8 నుంచి 10వ తరగతి చదువుతున్న ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేస్తున్నారని, బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాక వారి హక్కులకు భంగా కలిగించి బంగారు లాంటి విషత్‌ను నాశనం చేసిన వారవుతున్నారని తల్లిదండ్రులకు వివరించామన్నారు. గ్రామస్థాయిలో మహిళ పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు , వివిధ శాఖలకు చెందిన అధికారులు బాల్యవివాహాలపై గ్రామాల్లో అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలుగా నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. తమ చిన్నారుల హక్కులను కాలరాస్తు వారి బంగారు భవిషత్‌ను చిదిమేయకుండా ఆడ పిల్లలంటే ఎందులోను తక్కువకాదనే ధైర్యంతో ఆడపిల్లల తండ్రులు ఉజ్వల భవిషత్‌ను అందించాలని కోరారు. బాలలలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తిన 1098 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మదేవి,మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంగాల గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ సుకులమ్మదేవి,మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంను గ్రామ పెద్దలు నిర్వహించనున్నారు.గ్రామంలో దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం సాయంత్రం నుండి గణపతి పూజ, పుణ్యాహవచనము, రక్షా బంధనము, అంకురార్పణ, అమ్మవారి విగ్రహాలకు జాలాది వాసము నివేద,మంగళహారతి, నివేద,తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమం కార్యక్రమాలతో ప్రారంభించారు.గురువారం గణపతి పూజ, యాగశాల ప్రవేశం మహాకళ అవాహనము, ఆరాధన ద్వారా తోరణ పూజ,ద్వాజకుంభరాధన, గణపతి హోమం, అంకురార్పణ హోమం, మూలమూర్తి హోమం, శాంతి హోమం అనంతరం దేవత విగ్రహాల క్షిరాదివాసం, అభిషేకం,పంచామృతాములతో మహా మంగళహారతి, నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఆదేరోజు సాయంత్రం దేవత మూర్తుల విగ్రహాల గ్రామోత్సవం, అరుగంటలకు సభా ప్రార్థన, మూల మూర్తి హోమం,శ్రీ సూక్త హోమాలతోపాటు తదితర హోమాలు నిర్వహింస్తారు. శుక్రవారం 10గంటల 24నిముషాలకు దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంను శ్రీశ్రీశ్రీ నరసింహ మూర్తి స్వామి ఆధ్వర్యంలో రమణచార్యులు శ్రీకాంత్ స్వామి బృందం నిర్వహిస్తారని, దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారుల అనుగ్రహం పొందుకోవాలని గ్రామ పెద్దలు సూచించారు.



## గజ్జహళ్లిలో ఘనంగా ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోర్పణంతో ధ్వజారోహణ, గోపుజా, గంగిపూజా,గణపతిపూజా,కలశస్థాపన, పుణ్యావాహన,బ్రాహ్మణ పూజా,అంకుర్పాణ పూజా,మహానైవేద్యంమహామంగళరాతి,శ్రీంరామకోటి ప్రతిష్టాపన,సాయంకాలం గణపతి వాస్తు,రాక్షమ్మ హోమం,జణలాధివాసం స్వస్తి పూజాలు విశేషంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత హనుమంతరెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిమ్మారెడ్డి,వారి కుటుంబ సభ్యులు ,భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు.ఆదేవిధంగా గ్రామంలో గురు,శుక్రవారాల్లో కూడా దేవాలయాల్లో విశేషంగా పూజలు జరగనున్నాయి.గ్రామ దేవత దేవమ్మదేవి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాలు, పూజలు గ్రామంలో పండుగ వాతవరణంలో జరపనున్నారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హజరైయ్యారు.

## ఈ నెల 22,23తేదీలలో శ్రీ శ్రీ గంగాభవానిదేవి రథోత్సవం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా. పెద్దకడబూరు మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగాభవాని దేవి రథ మహోత్స వాలు ఈనెల22.23తేదిలలో రెండు రోజుల పాటు జరుగు తాయని ఈఉత్సావాలుశ్రీ శ్రీ ఉత్సబుడ్డప్పతాత. ఉచ్చబుడ్డప్ప తాత. శ్రీ బసలింగమ్మవ్వ అద్వర్యంలో ఉత్సవాలు జరుగు తా యని ఆలయ నిర్వాహకులుతెలిపారు. అలాగే 22వతేదిన శ్రీ శ్రీ గంగాభవాని దేవికి ఉదయం 8 గంటలకు మహ గణపతి పూజ.9గంటలకు జలాభిషేకం 12గంటలకుగణారాధన. 2గంటలకు కుంభతీర్థం సాయంత్రము 5 గంటలకు శ్రీ శ్రీ బసలింగమ్మవ్వ అమృత ఆశ్వీ ర్వాదములతో రథోత్సవం లాగునున్నా రనివారుతెలిపారు.రాత్రి9గంటల ప్రాంతంలో నందికోలు సేవ 23వ తేదిన ఉదయం8గంటలకు గంగాభవాని దేవికి ఆకుపూజ. సాయంత్రం గంటలకు శ్రీ గంగాగౌరిదేవీకళ్యాణి మహోత్సవం. పరమశివునితో రంగులాట వంటివి జరుగుతాయని వారు తెలిపారు. ఈరథోత్సవాన్ని తిలకించేందుకు కర్నాటక ఆంధ్ర రాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో భక్తులుతో పాటు గ్రామం చుట్టా ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని చెప్పారు.

# పంచాయతీ పన్నుల వసూలు వేగవంతం చేయాలి

**– డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి**

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీలతో పన్నుల వసూలు చేయడం వేగవంతం చేయాలని ఆదోని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మంత్రాలయం గ్రామ పంచాయతీలను సందర్శించి పంచాయతీలో పన్నులు పన్నేతరములు వసూళ్లు బకాయిల స్థితి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పంచాయతీ అభివృద్ధి అధికారి ఇంటింటికెళ్ళి పన్నులను పూర్తి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణ పంచాయతీ పో ర్టల్ ద్వారా అన్ని పనులు పన్నేతరములు చెల్లింపులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 20వ తేదిలోపు 100శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులు డిప్యూటీ ఎంపిడిఓలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్ డిప్యూటీ ఎంపిడిఓ రామాంజనేయులు, పిడిఓ ఉపేంద్రరెడ్డి, హనుమంతు, పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# అహోబిలం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**-మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఫిబ్రవరి 21 నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి నారా లోకేష్‌ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆహ్వానించారు. బుధవారం ఆమె మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు తప్పకుండా రావాలని ఆమె మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. అలాగే శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మర్యాదపరంగా కలిసి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించడం జరిగింది.

## ఇంటి పన్ను లక్ష్యాలను త్వరగతిన పూర్తిచేయాలి-డిఎల్డిఓ రమణారెడ్డి



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను లక్ష్యాలను త్వగతిన పూర్తి చేయాలనీ మండల అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో పర్యటించిన డిఎల్డిఓ రమణ రెడ్డి మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇంటి పన్ను లక్ష్యాలను త్వరగతిన చేరుకోవాలని,మార్చి 31 లోపు పూర్తి చేయాలనీ అందుకు సచివాలయం అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 10809ఇండ్లకు గాను అందుకు 22లక్షల 17వేల రూపాయలు డిమాండ్ ఉండగా అందులో 71శాతం పన్ను15లక్షల92 వేలు ప్రభుత్వానికి చెల్లించారాని మిగతా 29శాతం 6లక్షల 24వేల రూపాయల పన్ను చెలించాల్సి ఉందని డిఎల్డిఓ కు డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి తెలిపారు. అనంతరం బెళగల్ సచివాలయం-1ను తనిఖీ చేసి ఇంటి పన్ను, అటెండెన్స్,స్వచ్ఛ భారత్, కుటుంబ ఏకికృత సర్వే తదితర అంశాలపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు పాల్పడితే చర్యలు

**– డిఎస్పీ వెంకటరామయ్య**

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలోని ఆస్పరి మండలం జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థులకు, మహిళలకు ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై డిఎస్పీ వెంకట రామయ్య అవగాహన కల్పించారు. బుధవారం డిఎస్పీ పర్యావేక్షణలో మహిళలపై జరిగే నేరాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు వంటి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానస్పద కాల్స్, మేసేజ్‌లు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సమాజంలో జరిగే నేరాలను నిరోధించడంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సిఐ గంగాధర్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఫౌండేషన్ పేద వారికి ఎంతో అండగా నిలుస్తుంది. మంతెన వెంకటరామరాజు నిరుపేదల కోసం వారికి ఆర్థిక భరోసాను ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గంలో ఎన్నోసార్లు వివిధ రకాలసేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గతంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను అందించడం జరిగింది. విద్యార్థులకు, పేద వారికి ఆర్థిక పరిస్థితులు బాగోలేని వారికి టంగుటూరి శీనయ్య చొరవతో వారికి చెక్కులను అందజేసి వారికి అండగా నిలవడం జరిగింది. అందులో భాగంగా బుధవారంనాడు మరో ముగ్గురికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, నాగరాజు, లాయర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఓలపై అధిక పని ఒత్తిడి తగ్గించాలి

**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్‌ఓలపై పెరుగుతున్న అధిక పని ఒత్తిడి తగ్గించాలని మండల వీఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్ సాహెబ్ బుధవారం తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వీఆర్‌ఓలు నిరసనగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వీఆర్‌ఓలు మాట్లాడుతూ, ఇటీవల సేవలపై పని ఒత్తిడి కారణంగా తీవ్ర మానసిక క్షోభ, మానసిక వేదనను అనుభవిస్తున్న సంఘటనలు పెరిగాయని, అధిక పని భారం కారణంగా కొన్ని రోడ్డు ప్రమాదాలు, ప్రమాద పరిస్థితులు కూడా సంభవించాయని అన్నారు. కొంతమంది వీఆర్‌ఓలు ఈ ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయని సంఘటిత ఆందోళన వ్యక్తం చేసారు. అయితే, ఈ పరిస్థితులపై ఇంకా సంబంధిత అధికారుల నుండి తగిన స్పందన లేకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఓలపై ఉన్న పని భారాన్ని తక్షణమే తగ్గించాలని, కనీస అవసరమైన సూచనలను అమల్లో పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డి టి పటాన్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. నిరసన కార్యక్రమంలో మండలంలోని వీఆర్‌ఓలు శివన్న, గిత్త శ్రీనివాసులు, ముర్తుజావలి, మక్బూల్, మద్దిలేటి, పురంధరుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలి..ఎమ్మెల్యే అఖిలప్రియ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శాసనసభలో కోరారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా బుధవారం ఆమె శాసనసభలో కోరినట్లు తెలిపారు. మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఏరియాలో 30పడకల హాస్పిటల్ నుంచి 50 పడకల హాస్పిటల్ చేయడం జరిగిందని, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ చాలా అవసరమని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కర్నూలు చిత్తూరు జాతీయ రహదారికి దగ్గరగా నాలుగు మండలాలు ఉన్నాయని ఇక్కడ ఎక్కువ శాతం ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని సంబంధిత పరికరాలు ఆళ్లగడ్డలో లేకపోవడం వలన చాలామంది జీవితాలు కోల్పోతున్నారని, ఉదాహరణకు సొంత మా అమ్మకి యాక్సిడెంట్ అయితే సరైన సదుపాయాలు లేకపోవడం మా అమ్మని మరియు అలాగే మా నాన్నని కోల్పోవడం జరిగిందన్నారు. మాకుటుంబంలో జరిగినట్లుగా ఏ కుటుంబంలో జరగకూడదనే ఉద్దేశంతోనే, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ నిర్మించాలని ఎమ్మెల్యే అఖిల ప్రియ కోరారు. 100 పడకల హాస్పిటల్ నిర్మించడానికి సమయం పడుతుంది అనుకుంటే ఆళ్లగడ్డకు అంత వరకు ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎందుకంటే ఇటీవల కాలంలోనే ఎన్నో యాక్సిడెంట్లు ఆళ్లగడ్డ ఏరియాలో జరిగాయని, కావలసిన సదుపాయాలు లేకపోవడంతో చాలామంది చనిపోవడం జరిగిందని ఇలా ఎప్పటికీ జరగకుండా ఉండాలంటే కచ్చితంగా ట్రామాసెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె శాసనసభలో చెప్పడం జరిగింది. ఆమె ప్రశ్నకు సమాధానంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడు 30 పడకల నుంచి 50 పడకల హాస్పిటల్‌ను సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారడంతో హాస్పిటల్ నిర్మాణం ఆగిపోవడం జరిగిందన్నారు. మళ్ళీ ఇప్పుడు మన ప్రభుత్వంలో 50 పడకల హాస్పిటల్ నిర్మించడం జరిగిందని, 50 పడకల నుంచి 100 పడకల హాస్పిటల్ గురించి కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే 100కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఉండాలని కచ్చితంగా ఆళ్లగడ్డకు ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా ఆర్ట్ ఎగ్జిబిషన్

**-చిన్నారుల కుంచె నుంచి అద్భుత సృజనలు**
**-సృజనాత్మకతకు పదును పెట్టాలి: డాక్టర్ సంజీవ,డాక్టర్ శ్యామల**
**-మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ:**
**-ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో వెలసిన ఎల్‌కెఆర్ గ్లోబల్ స్కూల్ బుధవారం చిన్నారుల రంగుల ప్రపంచంగా మారింది. పాఠశాల ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులచే నిర్వహించిన ఆర్ట్ ఎగ్జిబిషన్ వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

**సృజనాత్మకతకు పదును పెట్టాలి :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సంజీవ, డాక్టర్ శ్యామల హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల పిల్లల్లో దాగి ఉన్న అద్భుతమైన సృజనాత్మకతను వెలికితీయవచ్చని కొనియాడారు. కేవలం చదువే కాకుండా, కళల పట్ల ఆసక్తి పెంచడం వారి మేధోవికాసానికి ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు.

**మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ :** పాఠశాల డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి, సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో మేటిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఒక వేదికగా నిలుస్తాయని ఆయన వివరించారు.

**సందడిగా సాగిన ప్రదర్శన:** ప్రీ-ప్రైమరీ చిన్నారులు తాము స్వయంగా తయారు చేసిన చిత్రపటాలు, కళాఖండాలను ప్రదర్శించిన తీరు సందర్శకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటలో సత్తా చాటిన డి.జె మధు



మాట్లాడుతున్న డిజె మధు, అనిల్ మాస్టర్

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** జీ తెలుగులో ప్రసారమయ్యే ఆట డ్యాన్స్ కార్యక్రమంలో డిజె మధు సత్తా చాటారు. బనగానపల్లె పట్టణంలో దాదాపు 8సంవత్సరాలక్రితం మొదలుపెట్టిన ఎకె డ్యాన్స్ స్టూడియో ఎంతో మంది విద్యార్థులలో చైతన్యం నింపుతూ కూచిపూడి, భరత నాట్యం, సాంస్కృతిక నాట్యాలు నేర్పుతూ ఉన్నతస్థాయి నుంచి పెద్దస్థాయికి ఎదగడం జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం ఎ.కె డ్యాన్స్ స్టూడియోలో డ్యాన్స్ నేర్చుకున్న మధుకృష్ణ జీ టివిలో ప్రసారమయ్యే డీ15 డ్యాన్స్‌లో పాల్గొని ఫైనల్‌లో విజేతగా నిలవడం జరిగింది. అదే విధంగా జీ తెలుగులో ప్రసారమయ్యే ఆట రియాలిటి డ్యాన్స్ షో జి5 యాప్ ప్రతి శనివారం ఆదివారం టివిలో ప్రసారమవుతుంది. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా జాని మాస్టర్, రెట్రో హిరోయిన్ రాధికా, మెగా ఫ్యామిలి నిహారిక పాల్గొన్నారు. కొరియోగ్రాఫర్ డి.జె మధు కంటెస్టంట్ ప్రీతి నాయక్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా డి.జె మధు అనిల్ మాస్టర్‌లు మాట్లాడుతూ జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటలో డిజె మధుకు అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని ముమ్ముందు మరెన్నో పథకాలు సాధించి బనగానపల్లె నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తమ లక్ష్యమని తెలిపారు.

## హాలహర్విలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

**– రూ.76,542లు సొమ్ము రికవరీ– ఎంపిడిఓ**

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** ఉపాధి పనుల తనిఖీల్లో అవకతవకలకు మొత్తం రూ.76,542 రికవరీ చేశామని ఎంపిడిఓ పేర్కొన్నారు. మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 18వ సామాజిక తనిఖీల ప్రజావేదిక నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన సుమారు 12.66 కోట్ల విలువైన పనులపై ఈ తనిఖీలు జరిగాయి. మండలంలో మొత్తం 1,219 పనులు చేపట్టగా, కూలీల వేతనాలు కోసం 10.78కోట్లు, మెటిరియల్ ఖర్చుల కోసం 1.88కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. రికవరీ మరియు పెనాల్టీ తనిఖీల్లో తేలిన అవకతవకలకుగాను మొత్తం 76,542 రికవరీ చేయాలని, అలాగే బాధ్యులపై 57,500లు జరిమానా విధించినట్లు అడిషనల్ పిడి(ఇంచార్జ్) మాధవి లత పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్లు సరిగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రజావేదికలో డిడిఓ సఖీలాబాను, ఏడిడి లక్ష్మన్న, ఎంపిడిఓ వరలక్ష్మీ, ఏపిఓ చక్రవర్తి, డివిసి ఆదినారాయణ, ఎస్సార్పి కాంతయ్య, పంచాయతీరాజ్ ఏఈ సోమన్న, డిఆర్‌పిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ఆవశ్యకత,

## హక్కులు కోల్పోతే ఇబ్బంది

**ః- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు క్రాంతి నాయుడు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఉపాధి హామీ పథకం యొక్క ఆవశ్యకత, హక్కులు కోల్పోతే ఇబ్బంది పడతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు క్రాంతి నాయుడు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, ముఖ్యంగా పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటాన్ని ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పాత పథకం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, మహాత్మగాంధీ పేరును తీసివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తి ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు, కోఆర్డినేటర్ కాసీం వలి, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, నాయకులు బజారన్న, సాంబశివుడు, లాజరస్, రిజ్వాన్ పాల్గొన్నారు.

# కాల్వబుగ్గలో వైభవంగా పూర్ణాహుతి


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు చేసి పూర్ణాహుతి నిర్వహించినట్లు ఈఓ మద్దిలేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాల్వసాని నారాయణ, పాలకమండలి సభ్యులు కాకి రామచంద్రుడు, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, మండలి సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కాంగ్రెస్‌దే


షర్మిల యాత్రకు తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** రాబోయే రోజుల్లో భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బాలు యాదవ్ అన్నారు. గురువారం నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షర్మిల పర్యటన సందర్భంగా కోవెలకుంట్ల నుంచి బాలు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కార్మికులకు జరిగే అన్యాయంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ దేశ వ్యాప్తంగా జరిగే బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. బీజేపీ అంటేనే పేదవాని శాపం అని, వేల కోట్ల నిధులకు ఎసరుపెట్టి ఉపాధి హామీని కూనీ చేస్తున్నారని అన్నారు. వీటిపై భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చింది పేదవాని ఆకలితీర్చే అక్షయ పాత్ర అని, మోడి తెచ్చించి పేదవాడి నోరుకొట్టే అరాచక చట్టం అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదలకు న్యాయం జరిగేలా చట్టాన్ని అమలులోకి తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# భక్తిశ్రద్ధలతో బస్మ బుధవారం


పెద్ద బోదనం సెయింట్ స్టీఫెన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న చర్చీ ఫాదర్

**చాగలమర్రి, మేజర్‌న్యూస్:** క్రైస్తవులకు ఉపవాసదినాలు బుధవారంనాడు ప్రారంభమయ్యాయని పెద్ద బోదనం సెయింట్ స్టిఫెన్ చర్చిలో రెవరెండ్ చెంచుల రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన బస్మ బుధవారానికిక గుర్తుగా నుదుటిపై శిలువ గుర్తు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈ ఉపవాస దినాల్లో అత్యాధ్మికంగా అభివృద్ధి చెందాలని నూతనంగా ప్రతిష్టించబడిన పరిశుద్ధ స్టీఫెన్ ఆలయంలో బస్మ బుధవారపు ఉపవాస దినాల ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత కాలానికి ముందు ఈ దినాలు ప్రారంభమవుతాయని వీటిని లెంట్ దినాలుగా పిలుస్తారన్నారు. ఆకులు రాలి చిగురించడం జరుగుతుందని అందుకే లెంట్ దినముగా భావిస్తారన్నారు. ఈ నాటి నుండి ఈస్టర్ పండుగకు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టలాది వారముగా గుర్తిస్తారన్నారు. ఆ మట్టలాది వారము జయోత్సవం గుర్తుగా కజ్జుర మట్టలను తీసుకొని గుడి ప్రదక్షిణలు చేస్తారన్నారు. ఆ కర్జుర మట్టలను బస్మ బుధవారంరోజు కాల్చి బూడిద చేసి నుదుడిపై శిలువ గుర్తు వేయడం జరుగుతుందన్నారు. ఈ రోజు నుండి తెల్లవారుజామున రాత్రివేళ శుక్రవారం రోజులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నా. మండలంలోని ముత్యాలపాడు రెవరెండ్ జి.వి చంద్రశేఖర్, చాగలమర్రిలో రెవరెండ్ నందమ్ ఐజెక్, మజ్జురులో రెవరెండ్ గాలిపోతు సంపత్ సౌందర్య రాజు, మండలంలోని సి.ఎస్.ఐ, ఆర్.సి.ఎం, ప్రవేట్ చర్చిలలో ఈ దినాన్ని జరుపుకున్నారు. మరణాన్ని పాపం పట్ల పశ్చాతాపాన్ని చూచిస్తుందన్నారు. ఈ 40 రోజులు ఉపవాస దినాలుగా పునరుత్తానం పండుగకు ముందు శుభ శుక్రవారం ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ప్రార్థనలు జరుపుకుంటూ అత్యాధ్మికంగా అభివృద్ధి చెందాలని రెవరెండ్ చెంచుల రవీంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉపవాసము ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.

# చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సుబ్బలక్ష్మయ్య

- **దేవస్థానం అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలి**
- **టీడీపీ రాష్ట్ర నాయకుడు ఎన్ఎండి ఫయాజ్**


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కాళికాంబ చంద్రశేఖర దేవస్థానం చైర్మెన్‌గా బింగుమళ్ళ సుబ్బలక్ష్మయ్య ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నూతన పాలక మండలి దేవస్థానం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర నాయకులు ఫయాజ్ హాజరయ్యారు. మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటి ప్రమాణ స్వీకారం చేసింది. సభ్యులుగా వసుందరాదేవి, లక్ష్మణ్ సింగ్, రాజ్ పురోహిత్, బాబు సింగ్, పురోహితులు సుబ్రమణ్య శాస్త్రి, లక్ష్మీబాయి, వరలక్ష్మి, విజయభాస్కర్, భారతి, సుబ్రమణ్యంలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈవో లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో నూతన కమిటి బాధ్యతలను స్వీకరించింది. చైర్మెన్ సుబ్బలక్ష్మయ్య మాట్లాడుతూ అవకాశం కల్పించిన మంత్రి ఫరూక్‌తోపాటు నశ్యం సోదరులు ఫిరోజ్, ఫయాజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు తామన్నారు. ఫయాజ్ మాట్లాడుతూ నూతన పాలక మండలి అంకిత భావంతో పని చేయా లని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతం గా సేవా దృకృథంతో ఆలయ పటిష్టను పెంచే లా పాలక మండలి సమన్వయంతో ముందు కు సాగాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్, ప్రథమ నంది దేవ స్థానం చైర్మెన్ చలంబాబు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్, ఎపియుడ బ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మధుబాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కా ల్వ విజయ శేఖర్, అశో క్, వినయ్, నెరవాటి రవి, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, కృ ష్ణాంజనేయులు, వాకా వర ప్రసాద్, ఖండే ఆ నంద్, ఆర్వేటి వాసు, ఆర్‌వి సుబ్బయ్య, విజయ్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న షేక్షావలిరెడ్డి


విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తున్న నిర్వాహకులు

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : విద్యార్థులలో దాగిన ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు విద్యార్థుల్లో సమాజ చైతన్య స్ఫూర్తిని పెంచేందుకు నంద్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నంది బాలోత్సవాలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. బాలోత్సవంలో విజేతల కు నిలిచిన విద్యార్థులకు బహుమతులను ముఖ్యఅతిధుల చేతుల మీదుగా అందచేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఉపన్యాసం, తెలు గులో మాట్లాడటం, క్విజ్, సెల్ఫి, మ్యాప్ పెయింటింగ్, మెమొరీ టెస్ట్, మట్టితో బొమ్మలు, దేశభక్తి, అభ్యుదయ గీతాలు, కోలాటం, జానపద నృత్యం, పద్యభావం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రెండు రోజులుగా 21 పోటీలు జరిగాయి. ముఖ్యఅతిధులుగా డిసిహెచ్ఎస్ డా. లలిత, లైఫ్ ఆసుపత్రి అధినేత డా. యు.లక్ష్మిసౌజన్య, ఎఈఓ శివరామకృష్ణ, ఈఎన్‌టి స్పెషలిస్ట్ డా. శ్రీకాంత్, గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి, సన్ రైజ్ విద్యాసంస్థల అధినేత భాస్కర్, న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వర విద్యానికేతన్ క రస్పాండెంట్ వెంకటరాముడు, డా.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. షేక్‌షావలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీయడం అభినంద నీయమన్నారు. డా. లలిత మాట్లాడుతూ పిల్లలు ఆట పాటల్లో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. డా. లక్ష్మి సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. ఎంఇఓ శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అప్పుడే సమాజంలో ధైర్యంగా జీవిస్తారన్నారు. నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ మౌలాలి, నిర్వాహకులు నాగేష్ , రామరాజు, గోపాల్, ప్రసాద్, కిరణ్‌కుమార్, శివ, ఖాజా మొహిద్దీన్, రమణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**శానిటేషన్‌పై విద్యార్థుల్లో అవగాహన**

బాలోత్సవాల్లో భాగంగా మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ మురళి శుభ్రత, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మురళీ మాట్లాడు తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో రావూస్ విద్యార్థుల ప్రభంజనం

- **ఫలితాలు ఎవైనా ర్యాంకులు రావూస్ సొంతం**
- **కళాశాల ఛైర్మెన్ ఎఎంవి అప్పారావు**


ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో కళాశాల ఛైర్మెన్ ఎఎంవి అప్పారావు

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : ప్రభుత్వం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో రావూస్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల ఛైర్మెన్ ఎఎంవి అప్పారావు అన్నారు. పరీక్షల్లో ఫలితాలు ఎవైనా ర్యాంకులు రావూస్ కళాశాల సొంతం అన్నారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ గత 34 సంవత్సరా లుగా రావూస్ కళాశాల విద్యార్థులు ప్రతి పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ర్యాంకులు సాధించడం రావూస్ కళాశాల విద్యార్థులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఫలితాలు సాధించడానికి కృషి చేసిన జాతీయ స్థాయి అధ్యాపకులను, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జెఇఇ మెయిన్స్ ఫేస్-1లో హర్షిత, పృద్వీరాజ్, మంజునాథ్, ఇశ్రాత్ సుల్తానా, ఒమర్ సాకిబ్, సి.సుధాకర్, సల్మాన్ హుసేన్, రుఖయా, హేమత్, తిరుమంజి, లక్ష్మి రక్షిత, జి.శ్రీనివాసులు, జష్విన్‌రెడ్డిలు మంచి ఫర్సెంటైల్స్ సాధించారని ఛైర్మెన్, డైరెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి శ్రీ చైతన్య ఇన్‌ఫినిటీ లెర్నింగ్ ప్రొగ్రామ్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పద్మావతినగర్ నందు శ్రీ కృష్ణ దేవాలయం ఎదురుగా నూతన హంగులతో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన భవానాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో డిజిటల్ బోర్డుతో పాటు అత్యాధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆహ్లాదకరంగా చదువుకునే పరిస్థితులను కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెఇఇ అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న దీపికా పాటిల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13 నుంచి 15వరకు కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికాపాటిల్ అభినందించారు. బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విభాగంలో కర్నూలు జిల్లా జట్టు చాంపియన్స్‌గా నిలవడం అభినందనీయమన్నారు. జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన వారు పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లోకేష్, వైస్ ప్రెసిడెంట్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని క్రీడా మైదానాన్ని అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్న కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన హుస్సేన్, రహిమాన్‌లు ఉన్నతాధికారకులను కోరారు. ఆ మేరకు బుధవారం కడప ఆర్‌జెడి కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్.విజయ్‌కుమార్‌కు ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము స్వచ్ఛందంగా నిధులు వెచ్చించడంతో పాటు దాతల సహకారంతో కళాశాలలో త్రాగునీటి సౌకర్యం, మెట్ల నిర్మాణం, బెంచీల ఏర్పాటు తదితర కార్యకలాపాలు చేపట్టి యువతను క్రీడల వైపు ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రిన్సిపాల్ తమపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వైఖరితో రాబోయే రోజుల్లో కూడా కళాశాల అభివృద్ధికి సహకరించ దానికి ముందుకురారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు కళాశాల విషయంపై విచారణ చేపట్టి ఆమెపై చర్యలు చేపట్టి కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## అర్బన్ సిఐ ఇంతియాజ్‌బాషాకు సన్మానం


ఇంతియాజ్‌బాషాను సన్మానించిన ఏఈ.నాగరాజుగౌడ్, మల్లికార్జునస్వామి

**డోన్, మేజర్‌న్యూస్:** శ్రీరామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు లక్షలాది మంది భక్తులకు సేవలు అందిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధినిర్వహణలో పాలుపంచుకున్న డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌భాషను బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ.నాగరాజుగౌడ్, వెల్దుర్తి మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు బోయినపల్లి మల్లికార్జునస్వామిలు ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐ ఇంతియాజ్‌భాషకు స్వామి రామకృష్ణ చిత్రపటాన్ని, మెమంటోను ప్రదానం చేశారు.

## ఉచితం పేరుతో వ్యాపారం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోండి


చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** ఉచితం పేరుతో మున్సిపాలిటీలో విలువైన స్థలం తీసుకొని వ్యాపారం చేసుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని స్థలాన్ని మున్సిపాలిటీ వారు తిరిగి స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, 16వ వార్డు కౌన్సిలర్ పి.సుంకయ్య, పట్టణ కన్వీనర్స్ కోయిలకొండ నాగరాజు, ఎస్.ఫులిశేఖర్, జి.అబ్బాస్, ఎన్.కె.రాంమోహన్, పుల్లయ్యలు బుధవారం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ దగ్గర సంవత్సరం క్రితం ఉచితంగా డోన్ పట్టణ ప్రజలకు మినరల్ వాటర్ సప్లై చేస్తానని, కోట్ల విలువైన మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో ఉచితంగా స్థలాన్ని తీసుకొని, వ్యాపారం చేసుకుంటున్న వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## జేఈఈలో మెరిసిన ఆణిముత్యం

**చాగలమర్రి, మేజర్‌న్యూస్:** జెఈఈ మెయిన్స్‌లో మండలంలోని ముత్యాలపల్లెకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. ముత్యాలపల్లె గ్రామానికి చెందిన తిప్పస్వామి నరసింహా రెడ్డి లక్ష్మీదేవి దంపతుల ఏకైక కుమారుడు తిప్పస్వామి వినయ్ కుమార్ రెడ్డి 99.79 పర్సంటేజ్ సాధించాడు. విజయవాడలోని శ్రీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు జెఈఈలో ప్రతిభ కనబరిచిన గ్రామీణ విద్యార్థి వినయ్ కుమార్‌రెడ్డిని కుటుంబీకులు, శ్రేయోభిలాషులు స్నేహితులు అభినందించడం జరిగింది.

## రామకృష్ణ పరమహంస బోధనలు దిక్సూచి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రామకృష్ణ పరమ హంస బోధనలు యువతకు దిక్సూచి లాంటిదని రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి అన్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమ హంస జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, అధ్యాపకులు ఇంతియాజ్ అహమ్మద్, శ్రావణికుమారి, రత్నా తదితరులు హాజరయ్యారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ పూర్వీకులు అందించిన వార సత్వ సంపదను, పద్ధతులను గౌరవించాలన్నారు. వివరగా జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి


మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి జి నాసరరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణాలు మంజూరైన లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ గృహ నిర్మాణాల ను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ కార్యాలయ నిర్వహణా ధికారి, మండల ప్రత్యేక అధి కారి జి నాసరరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగ అనసూయ, గృహ నిర్మాణ శాఖ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహిం చారు. సచివాలయాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించాలని సూచించారు. సచివాలయా లకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడా నికి ప్రతి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్:** రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీళ రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడులోని వ్యవసాయ కార్యాలయం నందు మాట్లాడుతూ మండలంలో 4648 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య రైతు సేవా కేంద్రాల ద్వారా పొందారని తెలిపారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే పి.ఎం కిసాన్ లబ్ధిపొందుటకు అర్హులని ఆమె తెలిపారు. ఇంకను ఎవరైనా రైతులు విశిష్ట సంఖ్యను పొందకపోతే తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ అధికారులను సంప్రదించి ఈ నెల 25వ తేదీలోగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందగలరని సూచించారు. అలాగే పంట నమోదుకు ఈ నెల 20వతేదీతో గడువు ము గుస్తున్నందున రైతులు పంట నమోదు కూడా చేయించుకోవాలని తెలిపారు. కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, సిబ్బంది పాల్గొన్నారు.

## రూపాల సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూపాల సంగమేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో మొత్తం రూ.3,56,585ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈఓ కమలాకర్ పర్యవేక్షించగా తాలుక పోలీసులు, జగన్నాథ కట్ట అభివృద్ధి సమితి సభ్యులు, గ్రామస్తులు, సర్పంచ్ మీసాల మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సి అండ్ డి ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో నిర్మాణ, ధ్వంస వ్యర్థాల నిర్వహణ కేంద్రం పనులను జూన్ 5వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో పనుల పురోగతిని సమీక్షించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని అన్నారు. సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాధ్, మున్సిపల్ కమీషనర్ శేషన్న, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సి అండ్ డి ప్లాంట్ నిర్మాణ పనులను జూన్ 5లోపు తప్పక పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పట్టణ అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్లాంట్‌ను సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌కు సంబంధించి డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను సిద్ధం చేయాలని ఏపిఐఐసి జోనల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులో అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలు, పర్యావరణ అనుమతులు, తదితర అంశాలు స్పష్టంగా ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## వైఎస్ నగర్ అభివృద్ధే ప్రధాన అజెండా


పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వైఎస్ నగర్ అభివృద్ధే తన ప్రధాన అజెండా అని టీడీపీ ఇన్‌చార్జి బుగ్గ రాముడు అన్నారు. మంత్రి ఫరూక్, నశ్యం సోద రులు ఫిరోజ్, ఫయాజ్‌ల సహకారంతో స్మశాన వాటిక పనులు శరవేగంగా జరుగుతున్నా యని తెలిపారు. బుధవారం పనులను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంఇ గుర్రప్పలు పరిశీ లించారు. బుగ్గరాముడు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. రెండు సంవత్సరాల్లోనే స్మశాన వాటిక అభివృద్ధి కొరకు మంత్రి ఫరూక్ ప్రత్యేక నిధులను కేటాయిం చారన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపురం వెంకయ్య మృతి తీరని లోటు


వెంక య్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మాజీ శాసనమండల సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహ న సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు ఐలాపురం వెంక య్య మృతి శాలివాహనులకు తీరని లోటని నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దయ్య, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ అన్నారు. నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో బుధవారం నంద్యాలలో సంతాప సభ ఏర్పాటు చేశారు. రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయం ఛైర్మన్, మాజీ శాలివాహన ఫెడరేషన్ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర ఆదేశాల మేరకు జరిగిన సంతాప సభలో వెంకయ్య చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. మద్దయ్య, సుధాకర్‌లు మాట్లాడుతూ వెంకయ్య సేవలు మరువలేనివన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం, రాష్ట్ర బిసి సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్, బేతంచెర్ల లక్ష్మన్నలు మాట్లాడుతూ వెంకటయ్య మృతి బాధాకరమన్నారు. ఆయన సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండలరాముడు, గురునాథ్, నాగభూషణం, గంగయ్య, రంగస్వామి, శివ, జనార్థన్, గంగిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## గైనిక్ విభాగ డాక్టర్ కార్తీక్‌కు అభినందన



కార్తీక్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా మెడికల్ సదస్సులో మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు స్థానం సాధించి ప్రతిభ చాటిన కర్నూలు మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ విద్యార్థి ఫైనలియర్ కార్తీక్‌ను అభినందించినట్లు కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరస మ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని మద్రాస్ మెడికల్ కాలేజీలో ఈ నెల 13, 14వ తేదీల్లో ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. కార్తీక్ హెటిరోటోపిక్ ప్రెగ్నెన్సీ యూనికార్నియేట్ యుటిరస్ విత్ నాన్ కమ్యునికేటింగ్ రుడిమెంటరీ హార్న్ కేస్ ప్రజెంటేషన్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గైనిక్ విభాగపు వైద్యులను, వైద్య విద్యార్థి కార్తీక్‌ను అభినందించినట్లు తెలిపారు.

## వక్రీకృత ప్రచారం తగదు

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు పరుస్తుంటే, తాము వ్యక్తిగత ఆసక్తిగా చేస్తున్నట్లు వక్రీకృత ప్రచారం చేయడం తగదని నగరపాలక సంస్థ డిసిపి వెంకటరమణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం విధుల్లో భాగంగా చర్యలు తీసుకోవడమే తమ బాధ్యత అని, ఎటువంటి వ్యక్తిగత కోణం లేదన్నారు. ఎల్‌పి నం. 232/81లో 10 సెంట్ల ఓపెన్ స్థలంలో జిప్లస్–1 భవన నిర్మాణానికి గోకుల్ వికాస్ సొసైటీ ప్రతినిధులు శ్రీకారం చుట్టగా, భవన నిర్మాణాలను నిలిపివేయాలని 2021లో పట్టణ ప్రణాళిక విభాగం నోటీసులు జారీ చేసిందన్నారు. అనంతరం 2024 ఫిబ్రవరిలో ఇంజనీర్స్ కాలనీకి చెందిన ధనిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రిట్ పిటిషన్ నం. 3832/2024 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఓపెన్ స్పేస్‌ను పరిరక్షించాలని, నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశాలు వెలువడినట్లు పేర్కొన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారమే నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని, ఎటువంటి వ్యక్తిగత ఆసక్తి లేదని, వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయరాదని విజ్ఞప్తి చేశారు.

## భారతదేశం గొప్ప సంస్కృతి దేశం



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశం గొప్ప సంస్కృతి సాంప్రదాయాల దేశమని రామకృష్ణ కళాశాల చైర్మెన్ రామకృష్ణారెడ్డి అన్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం రామకృష్ణ పరమ హంస, శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎబివిపి సభ్యులు రామకృష్ణ అతిథిగా హాజరయ్యారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ పరమ హంస ఆధ్యాత్మిక బోధనలు శివాజీ మహారాజ్ వీరగాథలు దేశ గౌరవాన్ని పెంచాయన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ యువతకు రామకృష్ణ పరమ హంస ఆదర్శమన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతోపాటు నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. డీన్ ఆఫ్ అకాడమిక్ ఎఎస్ ప్రగతి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. భారతదేశ చరిత్రలో గొప్ప వ్యక్తుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలన్నారు. చివరగా జాతీయ గీతంతో ముగించారు.

## భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు, ఇతర పారిశ్రామిక విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి యూనిట్‌లో అత్యవసర సిద్ధత తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విపత్తుల నిర్వహణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో క్రమం తప్పకుండా అత్యవసర మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అన్నారు. కార్మికులకు ప్రథమ చికిత్స శిక్షణ అందించడంతో పాటు ప్రమాద సూచికల బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి యూనిట్‌లో భద్రతా ప్రమాణాలను పరిశీలించే బాధ్యత గల సిబ్బందిని నియమించి కార్మికులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లే మార్గాలు ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో ప్రతి కార్మికుడికి తెలిసేలా చూడాలని తెలిపారు. ఎగ్జిట్ గేట్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి యూనిట్‌లో కనీసం రెండు కంటే ఎక్కువ ఎమర్జెన్సీ ఎగ్జిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాద సమయంలో కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఎవాక్యుయేషన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని, తాలాలు ఎవరి వద్ద ఉండాలి అనే విషయంపై స్పష్టత కలిగి ఉండాలని తెలిపారు. దుగ్గిరాలలోని టర్మరిక్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని అదుపులోకి తీసుకొచ్చేందుకు సుమారు 25 రోజులు పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. లలాగే పరిశ్రమలలో అమ్మోనియా లీకేజీ వంటి ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు సాంకేతిక నిపుణులు అందుబాటులో లేక ఆలస్యం జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఫ్యాక్టరీ యజమానులు నిపుణులను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనిచేసే కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ కల్పించాలని తెలిపారు. అమ్మోనియా లేక క్లోరిన్ వంటి వాయువులు లీక్ అయితే ఎంతమేరా వ్యాపిస్తాయో, ఎంత మందిని ఖాళీ చేయించాలి అనే వివరాలతో జిల్లా స్థాయిలో ముందస్తు ప్రణాళిక సిద్ధంగా ఉండాలని తెలిపారు. డోన్ మండలం ఉడుములపాడు గ్రామ సమీపంలోని అగ్రి సోల్ ప్రైవేట్ లిమిటెడ్, నంద్యాల మండలం ఊడుమాల్పురం ప్రాంతంలోని ఎస్పీ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమల నుంచి వచ్చే దుర్వాసన కారణంగా అక్కడ నివాసాలు నిర్మించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల రకాలు, నివారణ చర్యలు, ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమీటికి వివరించారు.

# జనవాసాల్లో పందుల పెంపకం నిషేధం

◆ కమిషనర్ విశ్వనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్


**కర్నూలు(కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగర పరిధిలో జనవాసాల్లో పందుల పెంపకానికి ఏ మాత్రం అనుమతి లేదని, ప్రజా ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా పందులను తప్పనిసరిగా శివారు ప్రాంతాల కు తరలించా ల్సిందేనని నగరపా లక కమీషనర్ పి విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధ వారం వెంకట రమణ కాలనీలోని నగరపాలక కార్యాలయలలో యుఎల్‌బి స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత న్యాయ స్థానాల మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవాసాల్లో పందుల పెంపకానికి అవకాశం లేదని తెలిపారు. పందుల పెంపకానికి బస్తిపాడులో 4ఎకరాల భూమిని కేటాయించే అంశాన్ని ప్రతిపాదించగా, పెంపకదారులు మరో రెండు ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వాలని కోరిన విషయాన్ని పరిశీలించి సాధ్య సాధ్యాలను నివేదికగా సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారుల ను ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ రవికుమార్, టుటౌన్ సిఐ నాగ రాజురావు, పశు సంవర్థక శాఖ ఏడి మల్లన్న, డిప్యూటీ డైరెక్టర్ మాధవ్, డిప్యూటీ తహశీల్దార్ ఆర్ విష్ణు ప్రసాద్, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా. నాగ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం రాయమాల్పూరం మోడల్ ప్రైమరీ పాఠశాల పూర్వ విద్యార్థులు దాతృత్వాన్ని చాటుకున్నారు. పూర్వ విద్యార్థిని జయమ్మ రూ. 5 వేల విలువైన చైర్స్, మరో పూర్వ విద్యార్థి షేక్ తూర్పునాటి హుసేన్ బాష, పాఠశాల అభివృద్ధి కోసం రూ. 1000 విరాళం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రమేష్ , టైలర్ అజీమ్, లక్ష్మీదేవి, సిద్దమ్మ, ఉపాధ్యాయులు ఓబయ్య, సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**12 తులాల వెండి వస్తువులు, ఒక టీవీ చోరీ**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలజీ విల్లాస్‌లో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి 12 తులాల వెండి వస్తువులు, ఒక టీవీ గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసుకుని వెళ్లారు. తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాలాజీ విల్లాస్‌లోని 118నంబర్ విల్లాలో నివాసముంటున్న నివాసముంటున్న నాగభూషణం అనే వ్యక్తి బిఎస్ఎన్ఎల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. ఆయన గత మూడురోజుల క్రితం ఇంటికి తాళం వేసి బెంగళూరుకు వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో దూరి ఇంట్లో ఉన్న వెండి దీపాలు, శ్రీరాముల వారు, అమ్మవారి విగ్రహాలు, పెద్ద టీవీని ఎత్తుకెళ్లారు. ఇంటి పక్కనే ఉన్న గోవిందాచారి తాలుకా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనానికి గల కారణాలు తెలుసుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాతృ, శిశు మరణాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మాతృ, శిశు మరణాలను ఘననీయంగా తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ, శిశు మరణాల కమిటి సమావేశం నిర్వహించారు. టంగుటూరు, డబ్ల్యూ.కొత్తపల్లి, యుపిహెచ్‌సి జగజ్జనని నగర్, యుపిహెచ్‌సి అహోబిలం రోడ్డు, ఎన్‌జిఓ కాలనీలోని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నమోదైన ఐదు శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేసి ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, వైద్య సేవలను సమయానికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మాతృ శిశు మరణాలు అత్యంత విషాధకరమైనవే కాకుండా వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపుతున్నాయని ఇకపై నిర్లక్ష్యం ఏ స్థాయిలోనూ సహించేది లేదని అన్నారు. ప్రతి గర్భిణీ, ప్రతి శిశువు భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని అన్నారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా సమగ్ర పరిరక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాధారణలు మాతృ శిశు మరణాలకు ప్రమాద కారణాలు అన్నారు. వీటిని అరికట్టేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలను తొలి దశలోనే నమోదు చేసి హైరిస్క్ కేసులను గుర్తించి పై స్థాయికి నివేదించాలని తెలిపారు. పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా క్షేత్ర స్థాయి సిబ్బంది క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డా.శారదాబాయి, ఎంసిహెచ్ నోడల్ అధికారి డా.ప్రసన్నలక్ష్మి, ప్రోగ్రామ్ అధికారి డా.ఎస్ఎస్ శ్రీజ, నంద్యాల సర్వజన ఆసుపత్రి గైనకాలజి విభాగం డా.పద్మజ, శిశు విభాగం రవీంద్రనాథ్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయాన్ని కూల్చితే ఎంతవరకైనా వెళ్తాం

◆ అన్ని అనుమతులతోనే ఆలయాన్ని నిర్మించాం

◆ కార్పొరేషన్ అధికారులను హెచ్చరించిన యాదవ సంఘం నాయకులు



మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక చెక్‌పోస్టులో నిర్మించిన శ్రీకృష్ణ ఆలయాన్ని కూల్చివేతకు ప్రయత్నిస్తే ఎంతవరకైనా వెళతామని నగరపాలక సంస్థ అధికారులను డిసిఎంఎస్ చైర్మన్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర రావు యాదవ్, డా. బాల మద్దయ్య యాదవ్, తిమ్మయ్య యాదవ్, అయ్యన్న యాదవ్, శేషపణి యాదవ్, బిజెపి నాయకులు నాగరాజు యాదవ్, యాదవ కమిటీ సభ్యులు, విహెచ్‌పి, భజరంగదళ్, హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం ఆలయాన్ని నగర పాలక సంస్థ అధికారులు కూల్చి వేస్తున్నారన్న సమాచారం రావడంతో నగరంలోని యాదవ సంఘాలతో పాటు అన్ని హిందూ సంఘాల నేతలు వేలాదిమంది శ్రీకృష్ణ ఆలయం వద్దకు చేరుకుని నగరపాలక సంస్థ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ ఆలయాన్ని నగరపాలక సంస్థ అధికారులు ఆలయ పరిధిలోని స్థలంపైన సరైన సమాచారం, అవగాహన లేకుండా మందిరాన్ని కూల్చివేస్తామని యాదవులను మానసికంగా ఆందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అప్పటి కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓ, తహశీల్దార్‌ల ఆమోదంతో పాటు అన్ని అనుమతులతో ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్, దేవశంకర్ యాదవ్, రమేష్ యాదవ్, నాగరాజు యాదవ్, డా. ఈశ్వరయ్య యాదవ్, డా. చంద్రయ్య యాదవ్, సింధు నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నగరంలోని శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సుదర్శన హోమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు కోరారు.

సూర్య www.suryaa.com
గురువారం | 19 ఫిబ్రవరి 2026

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన స్కూల్ బస్సు

- విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం
- కోవెలకుంట్లలో ఘటన


బస్సుపైనే ఒరిగిన విద్యుత్ స్తంభం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్ల లోని ఇందిరమ్మకాలనీలో బుధవారం ఉదయం 33 కెవి విద్యుత్ స్తంభాన్ని కోవెలకుంట్ల లోని జ్యోతి స్కూల్ బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులను స్కూల్ బస్సులో ఎక్కించుకొని వెళ్తుతుండగా మార్కెట్‌యార్డు ప్రహరిగోడ వెనుక ఉన్న ఇందిరమ్మ కాలనీ రస్తాలో ఎదురుగా వస్తున్న వాహానాన్ని తప్పించబోయి విద్యుత్ స్తంబాన్ని ఢీ కొంది. దీంతో విద్యుత్ స్తంభం విరిగి బస్సు పైనే వాలడంతో బస్సులో ఉన్న 25మంది విద్యార్థులు భయాందోనకు గురయ్యారు. వెంటనే స్థానికులు గుర్తించి విద్యుత్ శాఖ కార్యాలయానికి ఫోన్‌చేసి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే చేరుకొని సంఘుటనను చూసి భయాందోళనకు గురయ్యారు. ఇందిరఎమ్మ కాలనీకి వెళ్లే రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం ఉందని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపినప్పటికి ఎవరు పట్టించుకోకపోవడంతో ఈ సంఘటన జరిగిందని కాలనీ వాసులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# తొమ్మిది మంది విద్యార్థులు డీబార్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో బుధవారం జరిగిన యూజీ పరీక్షల్లో చూచిరాతకు పాల్పడిన 9మంది విద్యార్థులను డీబార్ చేసినట్లు యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య వెంకట బసవరావు వెల్లడించారు. ఆలూరులోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో ముగ్గురు, నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, డోన్ డిగ్రీ కళాశాల, ఆత్మకూరు వెంకటేశ్వర కళాశాల, ఎమ్మిగనూరు రావూస్ డిగ్రీ కళాశాల, కర్నూలులోని నందనం డిగ్రీ కళాశాలలో ఒక్కరు చొప్పున డీబార్ అయిన వారి జాబితాలో ఉన్నారు. పరీక్ష కేంద్రాల నిర్వాహకులు యూనివర్సిటీ నిబంధనలు తూ.చ తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు.

# 'పది' ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపర్చాలి


డీఈఓ జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధన్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల చేత నిర్మించబడ్డ స్టేజి ఓపెనింగ్ కోసం ముఖ్య అతిధిగా డి.ఈ.ఓ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రగతి గురించి 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఏవిధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలో ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులు మంచి మార్కులతో మన స్కూలు కు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన డొక్కా సీతమ్మ పథకాన్ని పరిశీలించి భోజనం రుచికరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యాశాఖా అధికారులు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో మంచిగా చదువుకొని స్కూలుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే స్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెల్పుతున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాల ను పచ్చదనంగా పరిశుభ్రంగా ఉంచుకోవా లని హెచ్.ఎం చెన్నకేశ్వరీ సూచించారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి మన పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని ఆమె తెలిపారు. పాఠశాల స్టేజి నిర్మాణంలో పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తమవంతుగా సహాయం అందించి స్టేజి పూర్తి అవుటకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరీ, పి. శ్రీనివాసరావు, రవిప్రకాష్ , పి.వి రమణ, జి. చెన్నయ్య, శ్రీనివాస రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామోజి తిరుపాలు, పి.డి దేవేంద్ర, కంబగిరిరాముడు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు
- జనసేన పారీలో 100 మంది చేరిక
- 26 నుండి సభ్యత్వ నమోదు


జనసేన పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చింతా రమేష్ బాబు

**నందికొట్కూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేసి సత్తా చాటాలని ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు జన సైనికులకు పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నుండి జనసేన పార్టీ నాయకులు మోటారు బైకు ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్, పటేల్ సెంటర్, శాంతి టాకీస్ మీదుగా టపాకాయలు పేలుస్తూ, డ్రమ్స్ వాయిస్తూ కేజీఎన్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ సాగింది. ముందుగా స్థానిక పటేల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండాను ఉమ్మడిజిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు, నందికొట్కూరు జనసే న పార్టీ సమన్వయకర్త నల్లమల రవికుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మండ్లెం రామిరెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో బ్రాహ్మణ కోట్కూరు గ్రామానికి చెందిన షేక్ వలి బాషా తో ఆయన ఆధ్వర్యంలో దాదాపు 100 మంది వివిధ పార్టీలను వీడి జనసేన పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి షేక్ వలి బాషను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని నేడు జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజల కోసం ముందుకొచ్చి పనిచేసే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో 21 మంది ఎమ్మెల్యేలు రెండు ఎంపీలు ఉన్న పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఈనెల 26వ తేదీ నుండి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని జనసేన సైనికులు గ్రామాల్లో పట్టణ ప్రాంతాల్లో జనసేన సభ్యత నమోదును పెంచాలని సూచించారు. అనంతరం జనసేన నాయకులు లక్ష్మీనారాయణ అనుచరులు 20 మంది బోరెల్లి వెంకటేష్, కొత్తపల్లె మండల నాయకులు పెరుమాళ్ళ ప్రవీణ్ అనుచరులు 10 మంది చేరారు, శ్రీనివాసులు యాదవ్, కరాటే మాస్టర్ గణేష్, భానుముక్కల హుస్సేన్ అలాగే ఆర్‌ఎంపీ డాక్టర్ హుస్సేన్ తదితరులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ శ్రీరాములు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఐటి కోఆర్డినేటర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, శ్రీశైలం జనసేన ఇంచార్జ్ రౌతు అశోక్ కుమార్, నందికొట్కూరు సీనియర్ నాయకులు మండ్లెం రామిరెడ్డి, మారుతి ఫోటో స్టూడియో అధినేత బాల రాజు, పోతుగంటి మద్దిలేటి, కుమార్, ప్రవీణ్, మోలకల శేషు, రాజు, పుష్ప, మాధవరం రాజు,ప్రభాకర్, నవీన్ రెడ్డి, వెంకటేష్, గంగాధర్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కల సాగుతో ఆర్థిక భరోసా

- సీఈఓ చంద్రశేఖర్


మాట్లాడుతున్న సీఈఓ ఆవుల చంద్రశేఖర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఔషధ మొక్కల సాగుతో రైతులకు ఆర్థిక భరోసా ఖాయమని ఏపి ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్య నిర్వాహణాధికారి (సీఈఓ) ఆవుల చంద్రశేఖర్ అన్నారు. వరుసగా మూడు రోజుల పాటు రాయలసీమ జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనలను విస్తృతంగా సాగించారు. తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల రైతులతో ఆయన నేరుగా కలిసి ఔషధ మొక్కలు సాగు చేస్తున్న పొలాలను బుధవారం స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడి సాధించిన రైతులను ప్రత్యేకంగా అభినందించారు. మార్కెటింగ్ అవకాశాలను, మెళకువలను వారికి వివరించారు. పలుచోట్ల ఔషధ తయారీ పరిశ్రమలను, కృషి విజ్ఞాన కేంద్రం, పరిశోధనాశాలలను సిఈఓ సందర్శించారు. ముందుగా అనంతపురం జిల్లా కసాపు రంలో నెట్టికంటి ఆంజనేయ స్వామి క్షేత్రాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం కర్నూలు జిల్లా ఆలూరు, అత్తిబెళగల్, జొహరాపురం, మంత్రాలయం, బనవాసిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పర్యటించారు. ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి విత్తన జన్యు పదార్థ కేంద్రం, అశ్వగంధ విత్తన ఉత్పత్తి నర్సరీలను పరిశీ లించారు. ఆధునిక పద్ధతుల్లో వర్మీ కంపోస్ట్ తయారీని, తేనె ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ఇసుక, మట్టి, వేర్లను ఏపిఎంఏపి బోర్డు సిఈఓ పరిశీలించారు. జిల్లాలో కుసుమ పంట బాగా రావడంతో ప్రయోజనాలను సిఈ ఓ ప్రత్యేకంగా వివరించారు. కుసుమ నూనె, పూలు, విత్తనాలు వైద్యాని కి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిఈఓ వెంట ఉప సిఈఓ ప్రదీప్, కార్తీక్, సమన్వయకర్త రాఘవేంద్ర చౌదరి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఆర్‌జేడీ సురేష్ బాబు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జేడీ సురేష్ బాబు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 23 నుంచి జిల్లాలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలను సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు ఆర్‌జేడీ(కడప) అధికారి సురేష్ బాబు ఆదేశించారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ కళాశాల టౌన్‌లో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్, ఆర్ఐఓ లాలప్పలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. అంతకుముందు ఇంటర్ బోర్డు సెక్రటరీ రంజిత్ బాషా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏవైనా సందేహాలుంటే పరీక్షల కన్వీనర్ లేదా డిఈసి సభ్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమన్వయంగా పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని రంజిత్ బాషా కోరారు.